# కెష్యోరాలు

## బి. రామకృష్ణ

మా పెద్దమ్మగారికి మంచి చీరతీసికొని రావాలని బజారుకు బయలుదేరాను మా పెద్దమ్మగారికి నేనంటే అమిత ప్రేమ తనకు మొదట అందరూ ఆడపిల్లలే కలగ టంతో నన్ను తీసికెళ్ళి పెంచింది తరువాత ఆమెకు కూడ మగపిలలు పుట్టారు నాకు జబ్బుచేసిందని తెలిస్తే మా వూరికి వచ్చేసింది వెంటనే ఉద్యోగంలో చేరాక నేనామెను చూడటానికి వీలుపడలేదు ఈమధ్య నన్ను చూడాలని ఉందని, వెంటనే రమ్మనీ, పదే పదే ఉత్తరాలు వ్రాసింది ఓ పదిరోజులు సెలవు పెటివచ్చా వచ్చినప్పటినుండి పిండి వంటల్తో నాపని క్రొత్తగా అత్తగారింటి నుంచి తిరిగొచ్చిన అమ్మాయిలా తయారయింది

అటువంటి ఆమెకు ఓ మంచి చీరకొనాలని బజారుకెళ్ళాను చీరకొని తీసుకుని తిరిగి వస్తూ ఒకహోటల్లో ప్రవేశించి కూర్చొని 'కూల్ డ్రింక్'కు ఆర్డరిచ్చి గోడలపై నున్న సినిమాపోస్టర్లు చూస్తున్నాను

"మేషరుగారూ" అంది ఓ స్త్రీకంఠం

నాకెదురుగా ఓ అమ్మాయి కూర్చొని వుంది ఇంతవరకు పిలిచింది అమే నని తెలుసుకోడానికి ఎంతోసేపు పట్టలేదు కాని ఎవర్ని పిలిచింది వూహించ లేక పోయాను అమ్మాయివైపు ఒకక్షణం చూచాను అంతకన్న ఎక్కువగా ఓ అందమైన అమ్మాయివైపు చూడటం భావ్యం కాదని సర్వరును రిమైండుచేశాను

"మేషరుగారూ" అంది మళ్ళీ నేను మేషర్నిగాను మరి ఎవర్ని పిలుస్తూంది? ఆఅమ్మాయి నావైపే చూస్తూంది

"మిమ్మల్నేనండీ" అంది యీమారు నాకేం పాలుపోవటం లేదు

"నేను మేష్టర్ని కాదండి పొరబడ్డారు" అన్నా "మీపేరు '__' కదూ" అంది "అవును" అన్నా నాపేరుగల అతను ఆమె మేష్టరు అయుండవచ్చు కాని నాపోలికలుగు వుండాలి "నేను మేష్టర్ని కాదండీ" అన్నాను

"అందరికీ కాకపోవచ్చు కాని నాకు మాత్రము మేషరే" అంది ఇంతలో సర్వరు కూల్ డ్రింకు తెచ్చిపెటి ఆఅమ్మాయివద్దకు వెళ్ళాడు నాకేమిలోచటంలేదు ఆ అమ్మాయికి మతిచెడి ఉండాలి, లేదా నాకైనా చెడిఉండాలి కూల్ డ్రింకు త్రాగాను అన్నిరుచులు తెలుస్తున్నాయి కాబట్టి నాకు మతివుందని నిర్ధారణచేసుకున్నాను ఇంతకూ నేను టెంపరరీ మేషరీకూడ చేయలేదు ఆ అమ్మాయి "మేష్టారూ" అంటుంది

"ఇప్పటికన్నా తెలుసుకొన్నారా" అంది మళ్ళీ ఇకవూరుకొని లాభంలేదనుకొన్నా "చూడండీ మీరు నావద్దచదువుకొన్నారా?" అడిగాను "అవును" అంది ధీమాగా "మీ పేరు?"

"సుశీలారణి" అంది పేరుకేం ఎక్కడెక్కడో వినిఉండొచ్చు పేరుచెప్పినా మనిషి గుర్తుకురావడంలేదు

"నావద్ద ఎప్పుడు చదువుకొన్నారు?" అన్నా "మీచేతే చెప్పిస్తా వినండి మరి మీ నుదుట మీద ఆ గాయం ఏమిటి?" అంది డిటెక్టివ్‌గా

"ఇదా నాచిన్నప్పుడు చదువుకొనే రోజుల్లో తగిలింది" అన్నా అయోమయంగా

"ఎలా తగిలింది?" ప్రశ్నించింది సుశీలారాణి

"సోడాబాటిల్ పగిలి పెంకు గుచ్చుకుంది" చెప్పాను "సోడాబాటిలు ఎవరు బద్దలు చేశారు?" అంది నా ప్రక్కనున్న కుర్చీలోకి వస్తూ

గతమంతా గిర్రున మెదడులోకి వచ్చింది

నేను చదువుకొనే రోజుల్లో ఒకసారి వేసవి సెలవుల్లో మాయింటికి వచ్చాను మాయింటి ప్రక్కన ఎవరో ఆఫీసరుండే వారు మధ్యాహ్నమయేసరికి మా అమ్మగారు ఆఫీసరు భార్య కబుర్లకు కూర్చునే వారు నేనేమో అన్ని రోజులూ రాత్రుల్లో మేలుకుని (తేనీరు సేవించి) చదివి పరీక్షలు వ్రాసి వచ్చాను ఇక్కడైనా పగలు కాస్త నిద్రపోదామంటే మా అమ్మగారికి పగటి నిద్ర అంటే చిర్రుమంటుంది తనపాటికి తాను ఆ వచ్చినావిడతో మాట్లాడుకోక నన్ను కేక లేసేది

ఈ సమయంలో ఆఫీసరుగారి భార్య ఓ చిన్న సలహా పారేసింది అదేమిటంటె నేను వెళ్ళి వారు పెంచుకొంటున్న ఆవిడ అన్న




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన దర్యనుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపుము

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1-4-0 లకు మాత్రము వి పి గా పంపగలము (వి పి చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము వివరములు మా పూచీపైన పంపబడును మేము పంపిన భోగటా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించి చూడుడు మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City

# ★ శిష్యురాలు ★

కూతురు సుశీలారాణికి పగటిపూట కొస్త ప్రైవేటు చెప్పాలట. అమ్మాయికి చెప్పడానికి తను యింటికి ఏ మేష్టరు రావడం లేనందునా, అమ్మాయిని మేష్టరింటికి పంపడానికి యిష్టం లేనందునా, అంతకుమించి అమ్మాయి వచ్చేయేడు సెకండుఫారములో ప్రవేశించబోతూ లెక్కలలో చాల వెనుకగా వున్నందునా, ఆ పదకొండేళ్ళ పిల్లకు నేను ప్రైవేటు చెప్పాలట

"నేనేం వీరి నౌఖరనుకొన్నదేమో వారింటికి వెళ్ళడానికి నామనస్సు అనుకొన్నా గాని వారింటినుండి వీనుల విందుగా వింటున్న రేడియోప్రోగ్రాం జ్ఞప్తికొచ్చేసరికి సరేనని ఒప్పుకున్నా అలాగైనా ప్రొద్దు గడపవచ్చుని మరునాడే డ్యూటీకి అటెండయ్యాను

ఆ అమ్మాయికి చెప్పడం అనుకొన్నంత సులభంగా లేదు అమ్మాయిని మురిపంగా పెంచి పెంకిఘటంగా తయారుచేశారు కాబట్టి రాణికి చెప్పాలంటే మాతాతలు దిగి వచ్చేవారు

"చూడండిమేష్టరూ ఎప్పుడూ చదువుతూంటే పిచ్చిపడుతుందటగా" అంటుంది పుస్తకం తీయకముందే

"ఫరవాలేదులే మరి అనేది ఒకటుంటేగా చెప్పడానికి" అంటూనే "ఎవరికండి" అనేసేది రాణి

"చూడండి మేష్టరు యిప్పుడేమో మంచి ప్రోగ్రాముంది మరి రేడియోపెట్టుకొందామండి అనేది "మరి లెక్కలమాటో?" "ఓస్ అవి మీరు చెయ్యలేరేమిటి, నేనుచేసి పెట్టడానికి మీరుచెయ్యండి అత్తయ్యతో నేనే చేశానంటాగా" అనేది తన బుద్ధిబలాన్ని ప్రదర్శిస్తూ

"అలా వీలుపడదు ముందు లెక్కలు పూర్తికానీ! అని కోపపడేవాడ్ని కాని ఫలితం నయాపైసంతయినా లేదు

ఒకరోజు మామూలుగా లెక్కచెప్తున్నా రాణి మాత్రం వినటంలేదని తెలుస్తోంది "వింటున్నావా?" అన్నా

"ఏమిటండి మేషరూ ఎప్పుడూ మీది ఒకేసొద అసలు మాకెప్పుడు సెలవు లిచ్చారుగా అంది

"ఇష్టము లేకుంటే వెళ్ళు" అన్నా అంతే పుస్తకాలుపారేసి రెండడుగులు త్వరగా వేసి "ధాం" అన్న శబ్దంతో ఆగిపోయింది

తొందరగా వెళ్ళబోతూ తన అత్తయ్యకు తెచ్చివుంచిన సోడాబాటిల్ తోసేసింది రాణి స్పెషల్ గా గ్యాస్ పట్టే పంపారేమో "ధాం" అని పగిలింది ప్రక్కనే కూర్చున్న నా నుదుటిమీద ఒకముక్క గుచ్చుకొంది గదంతా ముక్కలుపడ్డాయి రాణికిమాత్రం దైవవశాత్తు తగలలేదు

నానుదుటిమీద తగిలిన వెంటనే రక్తము చిమ్మి కుడికంటి పైనుండి కారడం మొదలు పెట్టింది కంటికే తగిలిందో మరి ఎక్కడ తగిలిందో అని సందేహం వచ్చేలాగుంది చూచేవారికి రక్తంచూస్తూనే రాణిగట్టిగా కెవ్వుమంది

ఆ అరుపుతో రాణి అత్తయ్య వచ్చి తడి గుడ్డతో రక్తంతుడిచి మందు వేసింది రాణి తన అత్తయ్యవెనుక దీనంగా చూస్తూంది

తనమీద చెపుతానేమో నని భయపడి పోయింది వాళ్ళత్తయ్య అడగనే అడిగింది, "ఎలాపగిలింది?" అని

"గ్యాస్ ఎక్కువైనట్లుంది అదే పగిలింది" అని బొంకాను ఎవరైతేనేం పొరపాటుకు

"ఇంతకూ ఆ దాసీది నా చేతికివ్వక యిక్కడుంచింది" అని దాసీదాన్ని కేకలేస్తూ వెళ్ళింది

"మేష్టరుగారూ, ఇక మీరుచెప్పినట్లు వింటానండి" అంది రాణి తరువాత భయంగా చెప్పిన లెక్కలు శ్రద్ధగాచేసేది తరువాత మేము ఆవూరినుండి బదిలీ అయిపోయాము రాణిని పూర్తిగామరిచి పోయాను ఈరోజుకు మరలజ్ఞప్తికి వచ్చింది!

"ఏమిటండి మేషారూ! తెలుసుకొన్నారా శిష్యురాలిని" అంది రాణి

"బాగాజ్ఞప్తి ఉంచుకున్నారే మాష్టర్ని మరి నేనేమోమరిచి మిమ్మల్ని గుర్తుపట్టలేక పోయాను"

తర్వాత యిద్దరం బయటకు వచ్చాము మీరు వూరునుండి వెళ్ళేలోపల మాయింటికి రండి మా అమ్మా నాన్నను పరిచయంచేస్తా" అని అడ్రసిచ్చి వెళ్ళిపోయింది ఒకనాటి శిష్యురాలు


"నీపెళ్ళి ప్రయత్నాలు చేస్తోంది అమ్మ" అంది కుసుమ నాతో కుసుమ మాపెద్దమ్మ కూమార్తె

"ఆవిడ కెందుకమ్మా అంత తొందర?"

"అదేమో! పిన్నిగారు అమ్మకు వ్రాశారట ఏదైనా మంచిపిల్లని చూడమని మరేమిటన్నయ్యా, ఎన్నాళ్ళింకా యిలా వుంటావు?" అంది కుసుమ

పెద్దమ్మకూడ చెప్పింది పెళ్ళి త్వరగా ఆమెచేతులమీదుగానే జరిపించాలని నేను సరే అలాగే అన్నాను అంతకన్నా ఆమెకు ఎదురుచెప్పలేక మరునాడు మధ్యాహ్నం నిద్రలేచేసరికి కుసుమచెప్పింది పెద్దమ్మ ఎక్కడికో అమ్మాయిని చూడటానికి వెళ్ళిందని ఏమి చేసుకొస్తుందో, ఎలాంటి అమ్మాయిని చూస్తుందో అన్నదిగులు పట్టుకొంది కాసేపు తిరిగి వద్దామని లేచి బయటికి నడిచాను

వెళ్లేలోగా రాణిని చూడాలనిపించి



చర్మబాధలకన్నిటికి
"సైబాల్"
చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, పొంటిపులు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.
"రమణిస్ బేబీ గ్రైప్"
తయారుచేయువారు
ది సౌత్ ఇండియన్
మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.
డిస్ట్రిబ్యూటర్లు:
సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్
విజయవాడ, సికింద్రాబాద్
బరంపురం (గంజాం), బొంబాయి బెంగుళూరుసిటీ



అ(డసుతీసుకొని వారింటికి బయలుదేరాను. క్రింద హాలులో ఎవరూ లేనట్లుంది పైన మేడగదిలో మాట్లాడుతున్నట్లున్నారు హాలునుండి పైకిపోయే మెట్లవద్ద రాణి నిలుచుని పైవారి మాటలు వింటున్నట్లుంది "రాణీ!" అని పిలిచాను

"ఓ! మేష్టరుగారూ! కూర్చోండి" అని హాలులో కుర్చీ చూపింది ఇద్దరం కూర్చున్నాక రాణి వాళ్ళనాన్న వచ్చాడు ఇద్దరికీ పరిచయంచేసింది రాణి

"పైకి కాఫీలు తీసి కెళ్ళమ్మా" అని పంపాడు రాణిని

"మారాణికి పెళ్ళిచెయ్యాలనుకున్నాము. ఆవిషయమే మాట్లాడుతున్నాము మీరు మా రాణికి మేష్టరటగా" అన్నాడు అవునన్నాను ఇంతలో రాణి కాఫీలతో తిరిగి వచ్చింది

"క్షమించండి మీరు రాణితో మాట్లాడుతుండండి వెంటనేవస్తా" అని రాణిని పైకి తీసికెళ్ళాడు వాళ్ళ నాన్న

కొంతసేపటికి రాణి వచ్చి కూర్చుంది "అందుకేనేమిటి అంతశ్రద్ధగా వింటున్నావు క్రిందనుండి" అన్నా

"లేదండి మరి పంతులుగారు పంతులమ్మను ఎప్పుడు చూపుతారు" అంది నవ్వుతూనే

"త్వరలోనే నీ మాదిరి చెప్పకుండానే పెళ్ళిచేసికోనులే" అన్నా

"ఇప్పుడేం నేను చేసుకోలేదుగా ఇంకా నయం మిమ్మల్ని మఱచిపోలేదుగా, మీరు మఱచినట్లు" అంది రాణి లేచి వెళ్లుతూ

పైన మాట్లాడుతున్నవారు కాఫీలు ముగించుకొని దిగివస్తున్నట్లుంది ముందు రాణి వాళ్ళ నాన్న దిగుతూ "మీకు వచ్చితే సరి ఇంతకీ అబ్బాయిని చూడటం మంచిది" అంటున్నాడు

"తప్పక చూడండి ఎప్పుడు వీలుంటే అప్పుడే చూడొచ్చు అదిగో మాయింటికే వచ్చాడే" అంటూ వచ్చింది మా పెద్దమ్మ నాకు అయోమయంగా వుంది

"ఇతనే మా అబ్బాయి" అంది పెద్దమ్మ "ఇక్కడి కెలా వచ్చావురా?" నన్ను చూచి అడిగింది

"అమ్మాయి రమ్మంటే వచ్చాడు" అన్నాడు రాణి తండ్రి మిగతా వివరాలన్నీ చెబుతూ

కాఫీ టిఫినలతో వచ్చిన రాణి అలాగే నిలుచుండిపోయింది

"అలా సిగ్గుపడటమెందుకు యియ్యవే" అంది రాణి తల్లి.

తరువాత మాసంలో మా పెళ్లి అయింది.



# స్తన్యామృతము

—చిత్రకారుడు: రావాడ కృష్ణ, పుల్లేటికుర్రు.

"కా స్తర్వరగారండి మేష్టారూ, సినిమాకి వెళ్ళాలి" అంది ఒకరోజు రాణి

"ఇంకా మేష్టరేమిటి? మా అమ్మ ఆ మాట వింటే మండిపడుతుంటేను" అన్నా

"ఇక మీదట అనను లే ."

"అదిగో మళ్ళీ మాష్టారంటే సరిపోతుం దేమిటి? గురు దక్షిణ యిచ్చుకోవాలి మరి"

"ఇచ్చానుగా చిన్నప్పుడే" అంది కిలకిల నవ్వుతూ నుదుటిమీది గాయం చూపుతూ

"ఇప్పుడు యివ్వవలసింది వేరు" అని చేతుల్లోకి తీసుకొన్నాను

ఇంకా తాను 'మేష్టార'నే పిలుస్తుంది. మా మిత్రులు ఇప్పుడు కూడా వేళాకోళాలాడడానికి "మా కెమ్మురాలేమంటోం" దంటారు. ★